సచివాలయ ఉద్యోగుల

బదిలీల కోలాహలం

- పంచాయతీ, ఇంజనీరింగ్, వ్యవసాయశాఖలలో కౌన్సెలింగ్
- 764 మందికి స్థానచలనం

కడప రూరల్/ ఎర్రముక్కపల్లె, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం గ్రామ వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు శనివారం నుంచి బది లీల ప్రక్రియ ప్రారంభమైంది. ఒకే చోట ఐదేళ్ల సర్వీస్ పూర్తి అయినవారితో పాటు రిక్వెస్ట్ బదిలీ లకు సంబంధించిన దరఖాస్తుదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బదిలీ జాబితాలోని ఉద్యోగులం దరు ఆయా శాఖల కార్యాలయాల వద్ద నిర్వహిం చిన కౌన్సెలింగ్‌కు తరలి రావడంతో కోలాహలం కనిపించింది.

జిల్లా పంచాయతీ శాఖకు సంబం ధించి గ్రేడ్ - 5 సెక్రటరీలకు జడ్పీ ఆవరణలోని డీపీఆర్‌సీ భవనంలో మధ్యాహ్నం 3గంటల నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. బదిలీ జాబితాలోని 212 మంది దరఖాస్తులను డీపీవో రాజ్యలక్ష్మి, ఏవో ఖాదర్ బాషాలు పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్‌ను సజా వుగా నిర్వహించారు. ఇందులో 138 దరఖాస్తులు తప్పనిసరి బదిలీల జాబితాలో ఉండగా మరో 74 రిక్వెస్ట్ బదిలీలకు దరఖాస్తు చేసుకున్నారు. అలాగే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు కడప నగరంలోని ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ శ్రీనివాసులరెడ్డి, ఈఈలు చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రనాయక్, లక్ష్మీపతిరెడ్డి, దయాకర్‌రెడ్డిల బృందం కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తం 377 దరఖాస్తులను పరిశీలించి ఉద్యోగులు సూచించిన ఆప్షన్ల ప్రకారం బదిలీ ప్రక్రియను కొనసాగించారు. అలాగే కలెక్టరేట్‌లోని జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో సచివాల యాలలో పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్లకు కౌన్సెలింగ్‌ను నిర్వహించారు. కడప జిల్లా జేడీఏ చంద్రానాయక్, అన్నమయ్య జిల్లా ఏడీఏ మజీద్ అహ్మద్, కడప ఏడీఏ మాధవి, ఏవో శ్రీధర్‌ల బృందం మొత్తం 175 దరఖాస్తులను పరిశీ లించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకా రం కౌన్సెలింగ్ పక్రియను పూర్తిచే శారు. దీంతో పంచాయతీ, ఇంజనీరిం గ్, వ్యవసాయశాఖలలో శనివారం మొత్తం 764 మందికి బదిలీలకు సంబంధించి కౌన్సెలింగ్‌ను నిర్వహిం చారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ శాఖలో 212 మంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో 377 మంది, వ్యవసాయశాఖలో 175 మందికి స్థానచలనం కలగనుంది.



డీపీఆర్‌సీలో సచివాలయ సెక్రటరీలకు కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తున్న డీపీవో రాజ్యలక్ష్మి, ఏవో ఖాదర్‌బాషా తదితరులు



కౌన్సెలింగ్ కార్యక్రమంలో కమిషనర్ మనోజ్‌రెడ్డి

కడప కార్పొరేషన్‌లో....

జిల్లాలో వార్డు సచివాలయ కార్యదర్శులకు బదిలీలు ప్రారంభించారు. జిల్లాలో కడప కార్పొరేషన్‌తో పాటు మున్సిపాలిటీలు 8 ఉన్నాయి. వీరిలో ఎడ్యుకేషన్ సెక్రటరీలు 256 మంది, వెల్ఫేర్ 256, శానిటేషన్ 260, అడ్మిన్ 2, అమెనిటీస్ 260, ప్లానింగ్ 260 మంది ఉన్నారు. వీరికి హేతుబద్ధీకరణతో పాటు బదిలీ ప్రక్రియ ఒకేసారి చేపట్టేందుకు ప్రభు త్వం నిర్ణయించింది. ఐదేళ్ల సర్వీస్ పూర్తి అయిన వారికి అదే మున్సిపాలిటీలలో బదిలీలు నిర్వహిస్తున్నారు. బదిలీ కార్యక్రమంలో కమీషనర్ మనోజ్‌రెడ్డితో పాటు వివిధ మున్సి పాలిటీల కమిషనర్లు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వెల్ఫేర్ అసిస్టెంట్లకు....

జిల్లాలోని వార్డు, గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లకు అదివారం కలెక్టరు కార్యాలయంలో బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టరు కొమ్మద్ది సరస్వతి పేర్కొన్నారు. ఐదేళ్లు ఒకే చోట పనిచేసిన వారితో పాటు రిక్వెస్టు ట్రాన్స్‌ఫర్‌లకు కూడా దరఖాస్తు చేసుకున్న వారు ఈ కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు.



హాజరైన సచివాలయ కార్యదర్శులు

ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన జడ్జి యామిని



వివరాలు తెలుసుకుంటున్న జడ్జి యామిని

కడప రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర కారాగారం లోని ఖైదీలు జిల్లా న్యాయసేవాధిక సంస్థ అద్వర్యంలో నిర్వహించే ఉచిత న్యాయసహాయాన్ని సద్విని యోగం చేసుకోవాలని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని పేర్కొన్నారు. శనివారం నగరంలోని కడప పురుషుల కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళ కారాగారం, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను విజిట్ చేశారు. ఈ సందర్భంగా జడ్జి ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివ రాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. జైలు పరిసరా లను, వంట గదులను, రిజిష్టర్లను, టాయిలెట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్, మానసిక వ్యాధులతో బాధపడే ఖైదీల ఆరోగ్య విషయాలను, వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ఖైదీల ఆరోగ్య విష యాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని వైద్యాధికారులకు సూచిం చారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబాఫక్రుద్దీన్, జైలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీ కౌన్సెలింగ్ ఏర్పాట్లపై సమీక్ష

ట్రిపుల్‌ఐటీ కౌన్సెలింగ్ ప్రక్రియ ఏర్పాట్లపై సమీక్ష

వేంపల్లె, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ట్రిపుల్‌ఐటీ అడ్మిషన్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లపై ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్త అధికారులతో సమీక్షించారు. ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లోని సెంట్రల్ లైబ్రరీలో ఈనెల 30 జూలై 1వ తేదీ కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులు కాల్‌లెటర్‌లో తెలిపిన విధంగా ఒరిజినల్ సర్టిఫికెట్లు, మూడు సెట్ల జిరాక్స్ పత్రాలు, విద్యార్థి, తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ఫొటోలతో పాటు సంబంధిత ఫీజుతో కౌన్సెలింగ్ ప్రక్రియకు వారికి కేటా యించిన తేదీన హాజరు కావాలని డైరెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ డాక్టర్ రమేష్ కైలాష్, అసోసియేట్ డీన్‌లు, క్యాంపస్ మెయింటెనెన్స్, సెక్యూరిటీ ఆఫీసర్‌లు, పీఆర్ఓ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ కుమారస్వామి గుప్త

రైతుల ద్వారానే విక్రయ కేంద్రాలు

- డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి

కడప ఎన్టీఆర్ సర్కిల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): రైతు ఉత్పత్తిదారుల సంస్థ నేతృత్వంలో రైతులు పండించిన వివిధ రకాల పంటల దిగుబడుల అమ్మకాలను వారి ద్వారా చేపడు తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. డీఆర్‌డీఏ సమావేశ మంది రంలో శనివారం రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 35 మండలాల్లో రైతు ఉత్ప త్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో 1931 మంది రైతులు సంఘాలుగా ఏర్పాటు చేసుకుని ప్రత్య క్షంగా లబ్ధి పొందుతున్నారన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధికారుల పర్యవేక్షణలో రైతులు పండించే వరి, మొక్కజొన్న, జొన్న, రాగులు, సజ్జలు, అరికెలు, కొర్రలు, శనగలు, మిరప, అరటి, చీనీ నిమ్మ వివిధ రకాల కూరగాయలను రైతుల ద్వారానే అమ్మకాలు నిర్వహిస్తున్నారని వివరించారు. పంటల దిగుబడులు నిల్వ చేసుకునేందుకు గోదాము లను ఏర్పాటు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి రైతాంగానికి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టరు ద్వారా వ్యవసాయ, వ్యవసాయేతర కార్యకలా పాలను ఏకీకృతం చేసి జీవనోపాధులు మెరుగుపరచడం, పంటలకు సంబంధించి పెట్టు బడులు, వ్యవసాయ పనిముట్లు రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుం దన్నారు. అధునాతన సాంకేతికతో డ్రోన్ల ద్వారా వ్యవసాయం సులభతరం చేస్తూ.. జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా చేయడంతో రైతులు పండ్ల తోటల పెంపకం చేపడుతున్నా రన్నారు. ప్రభుత్వ ఇతర శాఖల సమన్వయంతో సెడ్ నెట్స్ సెరికల్చర్, డెయిరీ, ఫిషరీస్ వంటి జీవనోపాధులు ఏర్పాటు చేసి రైతు గ్రూపుల పరిపుష్టికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు పండించిన పంటలు వారి ద్వారానే ప్రాసెసింగ్, బ్రాండింగ్ చేసి నేరుగా వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ మేరకు పలు అంశాలపై సిబ్బందికి ఆమె దిశ నిర్దేశం చేశారు. సమావేశంలో డీఆర్‌డీఏ ఏపీడీ వి.వెంకటేశ్వర్‌ప్రసాద్, డీపీయంలు, ఏపీయంలు, ఎఫ్‌బీఓలు, సీసీలు తితరులు పాల్గొన్నారు.

నాందేడ్-తిరుపతి-నాందేడ్ మధ్య రెండు రైళ్లు



కడప ఎర్రముక్కపల్లె,జూన్ 28 (ఆంధ్రజ్యోతి): నాందేడ్-తిరుపతి-నాందేడ్‌కు కడప మీదుగా రెండు ప్రత్యేక రైళ్లను నడపను న్నట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఎ.జనార్దన్ తెలిపారు. నాందేడ్ నుంచి తిరుపతికి (07189) ఈనెల 4, 11, 18, 25 తేదీలలో సాయంత్రం 4.30 గంటలకు రైలు బయలుదేరుతుందన్నారు. ఈరైలు గిద్ద లూరు, నంద్యాల మీదుగా ఎర్రగుంట్లకు శనివారం ఉదయం 7.8గంటలకు, కడపకు 8.48గంటలకు చేరుకొని రేణిగుంట మీదుగా తిరుపతికి శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు వెళ్తుందన్నారు. ఈ రైలు తిరుగు ప్రయాణంలో తిరుపతిలో శనివారం మధ్యా హ్నం 2.20 గంటలకు (ఈనెల 5, 12, 19, 26 తేదీలలో) బయలుదేరి శనివారం సాయంత్రం 4.13గంటలకు కడపకు చేరుకొని ఆదివారం 9.30గంటలకు నాందేడ్‌కు చేరుకోనుందన్నారు. అలాగే నాందేడ్ నుంచి తిరుపతికి (07015) ఈనెల 5, 12, 19, 26 తేదీలలో నాందేడ్‌లో సాయంత్రం 4.50 గంటలకు రైలు బయలు దేరుతుందన్నారు. ఈ రైలు కాచిగూడ, మహబూబ్‌నగర్ మీదుగా కడపకు ఆదివారం ఉదయం 7.05 గంటలకు చేరుకొని రేణిగుంట మీదుగా తిరుపతికి 10.10 గంటలకు వెళుతుందన్నారు. ఈ రైలు తిరుగు ప్రయాణంలో తిరుపతిలో ఆదివారం సాయంత్రం 4.40 గంటలకు (ఈనెల 6, 13, 20,27 తేదీలలో) బయలుదేరి 7.18 గంటలకు కడపకు చేరుకొని సోమవారం మధ్యాహ్నం 1.15 గంటలకు నాందేడ్‌కు చేరుకోనుందన్నారు. ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు ఈ ప్రత్యేక రైళ్లను వేసినట్లు తెలిపారు. ప్రయాణికులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అన్న ప్రసాద పంపిణీకి పటిష్ట చర్యలు

- టీటీడీ జేఈవో వీరబ్రహ్మం

ఒంటిమిట్ట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : ఒంటి మిట్ట కోదండ రామస్వామి ఆలయం వద్ద భక్తు లకు అన్న ప్రసాద పంపిణీకి పటిష్ట చర్యలు తీసుకోవాలని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఆదే శించారు. శనివారం ఒంటిమిట్టలోని కోదండరా మాలయాన్ని, దేవుడి కడపలోని వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట కోదం డరామస్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మరింతగా అన్న ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కల్యాణవేదిక వద్ద భక్తులకు కనిపించేలా శంఖు చక్రాలను ఏర్పాటు చేయా లన్నారు. భక్తులను ఆకట్టుకునేలా 27 నక్షత్రాల చెట్లను నాటాలన్నారు. ఆలయ పరిధిలో ఉన్న ఇంజనీరింగ్ పను లను సకాలంలో పూర్తి చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించా లన్నారు. అంతకుముందు ఆయన దేవుని కడప లక్ష్మీవెంక టేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పనులను త్వరగా చేయాలన్నారు. కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్‌రెడ్డి, టీటీడీ ఎస్ఐ వెంకటే శ్వర్లు, డిప్యూటీ ఈవోలు నగేష్‌బాబు, ప్రశాంతి, ఈఈలు నాగరాజు, సుమతి, ఆలయ అర్చకులు, రాఘవాచార్యులు, ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఒంటిమిట్టలో అధికారులతో మాట్లాడుతున్న టీటీడీ జేఈవో వీరబ్రహ్మం

వీలునామా ప్రకారం మఠాధిపతిని ఎంపిక చేయాలి

- మఠం గురుపత్ని మారుతీ మహాలక్షుమ్మ

బ్రహ్మంగారిమఠం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బ్రహ్మంగారిమఠం మఠాధిపతిగా నొస్సం గోవిందస్వామిని ఎంపిక చేయాలని పూర్వపు మఠాధిపతి వీరభోగ వసంత వేంకటేశ్వర స్వామి గురుపత్ని మారుతీ మహాలక్షుమ్మ కోరారు. శనివారం బ్రహ్మంగారిమఠం దేవ స్థానంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి ఆత్మబోధనం ప్రకారం పూర్వపుమఠాధిపతి రాసిన వీలునామాలో తన మొదటి భార్య నలుగురు కొడులకు మఠం ఆధ్యాత్మిక చింతన లేదని, వేదాంతశాస్త్రములలో ప్రాథమిక పరిజ్ఞానం లేదని, మఠం సంప్రదాయంలో కానీ, ఆచార వ్యవహారాల్లో కానీ వారికి పరిపాలన యోగ్య త లేదన్నారు. ఐదో కుమారుడు గోవిందస్వామి హిందూ మత సాంప్రదాయంలో వేద శాస్త్రంలో ప్రాథమిక పరిజ్ఞానం కలిగి ఉన్నారని ధార్మిక పరిషత్‌కు 2018లో వీలునామాలో పంపారన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామివారు చేసిన ఆత్మబోధం ప్రకారం నా తదనంతరం మఠాధిపతిగా గోవిందస్వామి నియామకాని ఆమోదించాలని కమిషనరును కోరినట్లుగా కూడా చెప్పారు. ఈ వీలునామాను దేవదాయ, ధర్మదాయ శాఖాధికారులు వెంటనే అమ లు చేయాలని మారుతీమహాలక్షుమ్మ కోరారు. కాగా, కొందరు కనీసం విషయం తెలుసు కోకుండా మఠాధిపతిగా వెంకటాద్రిస్వామిని నియామకం చేయాలని చూడగా.. తాను (మారుతీ మహాలక్షుమ్మ) కోర్టుకు వెళ్లి అడ్డుకున్నానని, మరికొందరు కుటుంబ కలహాలతో తాను కోర్టుకు ఎక్కానని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని దానిని భక్తులు, శిష్యులు ఎవరూ నమ్మవద్దని తెలిపారు. తాము కేవలం వీరబ్రహ్మేంద్రస్వామి ఆత్మ ప్రబోధంతో గోవిందస్వామి నియామకం అమలు చేయాలని మాత్రమే కోర్టులో కేసు వేశామన్నారు.



పాత్రికేయులతో మాట్లాడుతున్న వీరబ్రహ్మంగారి మఠం గురుపత్ని మారుతీ మహాలక్షుమ్మ

సింగిల్ విండోల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీకి లైన్ క్లియర్ 6

శవాన్ని పూడ్చలేని దుస్థితిలో.. 7



డిగ్రీ సెమిస్టర్ల పరీక్ష ఫలితాలు విడుదల 7

ఈ రోడ్డు ప్రయాణం.. నరకం 6

రైతులు నష్టపోకుండా పరిహారం అందాలి

- జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

కడప, కలెక్టరేట్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణలో ఉద్యాన పంటలు, చెట్లు కోల్పోతున్న రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుం డా పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులు, ఆయా డివిజన్ల ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ బెంగళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మా ణానికి సంబంధించి భూసేకరణ జరుగుతోందన్నారు. అందుకు సంబంధించి జమ్మలమ డుగు, వీఎన్‌పల్లి మండలాల్లో ఉద్యాన పంటలు కోల్పోతున్న రైతులకు ఎలాంటి నష్టం రాకుండా భూసేకరణ చట్టంలోని సంబంధిత ప్రామాణికాలను పాటిస్తూ పరిహారం అంచనాలను నివేదించాలన్నారు. వృక్షాల వయస్సు, చెట్ల పెంపకానికి ఎరువులు, ఇతర నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు రైతులు వెచ్చించిన వ్యయం తదతర అంశాలను ఉద్యానశాఖ అధికారులు ఖచ్చితంగా వాల్యూషన్ చేయాలన్నారు. ఇంకా పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ ఎన్‌హెచ్ పీడీ వెంకటపతి, జమ్మలమడుగు పులివెందుల ఆర్డీవోలు చిన్నయ్య, ఎన్‌హెచ్ ఏఐపీడీ అశోక్ కుమార్, ఆర్‌అండ్‌బీ నేషనల్ హైవే ఈఈ విజయభాస్కర్ రెడ్డి, ప్రాజెక్టుల ప్రతినిధులు ఫారెస్టు, భూ సేకరణ, రెవెన్యూ , ఉద్యాన వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసి అదితిసింగ్

కిడ్నాప్ కథ సుఖాంతం

- 24 గంటల్లోనే తల్లి ఒడికి చేరిన పసిబాలుడు

పులివెందుల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పులివెందుల పోలీసులు 24గంటల్లోపే కిడ్నాప్‌నకు గురైన పది రోజుల పసిబాలుడిని తల్లి ఒడికి చేర్చారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకెళితే... పులివెందుల పట్టణంలోని లక్ష్మీహాల్ సమీపంలో నివాసం ఉంటున్న రాజకుళాయమ్మ పదిరోజుల క్రితం కడప రిమ్స్‌లో మగబిడ్డకు జన్మనిచ్చింది. 18వ తేదీన రిమ్స్ నుంచి డిశ్చార్జి అయి రాజకుళాయమ్మ పులివెందులకు వచ్చారు. రాజకుళాయమ్మ ఫ్రెండ్ కుమారి బాలుడిని చూసుకుంటానని ఆమె ఇంటికి వచ్చింది. కానీ శుక్రవారం 11గంటల సమయంలో బాలుడిని నేను చూసు కుంటానని.. నువ్వు పడుకొని రెస్ట్ తీసుకోమని సలహా ఇచ్చింది. దీంతో రాజకుళాయమ్మ పడుకొని నిద్రించడంతో కుమారి పసిబిడ్డను తీసుకొని అక్కడి నుంచి పరారైంది. రాజకుళాయమ్మ నిద్రలేచి ఇంట్లో, చుట్టుపక్కల పరిశీలించినా పసిబడ్డ ఆచూకీ ఎక్కడ కనిపించ లేదు. దీంతో శుక్రవారం రాత్రి పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు సీసీ ఫుటేజీలను, కాల్‌లిస్టును పరిశీలించి రెండు బృందాలుగా విడిపోయి గాలింపు చర్యలు చేపట్టారు. అర్బన్‌సీఐ చాంద్‌బాష, ట్రాఫిక్ సీఐ హాజీవల్లిలు తన బృందంతో నూజివీడు వెళ్లారు. ఫోన్‌కాల్‌లో తాడిపత్రికి చెందిన కాల్స్ ఉండడంతో రూరల్ సీఐ రమణతో కలిసి మరో బృందం తాడిపత్రికి వెళ్లి అక్కడ ఆరా తీశారు. దీంతో కుమారి పసిబిడ్డతో పోలీసులకు కనిపించడంతో వెంటనే పులివెందుల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కుమారితో పాటు ఇందుకు సహకరించిన వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. రాజకుళాయమ్మ పది రోజుల బిడ్డను శనివారం సాయంత్రం 4గంటల ప్రాంతంలో పోలీసులు తల్లి ఒడికి చేర్చారు. కిడ్నాప్‌కు పాల్పడిన కుమారిని, మరికొందరిని అదుపులోకి తీసుకున్న పోలీ సులు కిడ్నాప్‌నకు గల కారణాలు, గతంలో ఇలాంటి కిడ్నాప్‌లకు పాల్పడ్డారా అనే విషయాలపై దర్యాప్తు సాగిస్తున్నారు.



అమ్మచెంతకు చేరిన పసిబాలుడు

ఈ రోడ్డు ప్రయాణం.. నరకం

- అర్ధాంతరంగా ఆగిన రాయచోటి- సుండుపల్లె డబుల్ రోడ్డు పనులు
- రెండేళ్లుగా ముందుకుపడని అడుగు
- కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

సుండుపల్లె, జూన్ 28(ఆంధ్రజ్యోతి): రహదారి పనులు ఆలస్యం కావడంతో ప్రజలు ప్రయాణానికి అవస్థలు పడుతున్నారు. ఇది రాయచోటి- సుండుపల్లె రోడ్డు పనుల దుస్థితి. ఈ మార్గంలో రెండు వరుసల రోడ్డు అభివృద్ధికి మూడేళ్ల కిందట నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినా ఇప్పటికీ పూర్తి కావడం లేదు. దీంతో ఈ మార్గంలో ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. రాయచోటి నుండి సుండుపల్లె, రాయవరం, పింఛా ప్రాంతాలకు నిత్యం రాకపోకలు జరుతుంటాయి. బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాల్లో ప్రజలు ప్రయాణం సాగించేందుకు సరైన రోడ్డు మార్గం లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలకు రావాలన్నా, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లాలన్నా సమయం వృథా అవుతోంది. ఇదంతా అధికారులు, పాలకులకు తెలిసినా నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గత ప్రభుత్వంలో అటవీ అనుమతుల సాకు

వైసీపీ పాలనలో డబుల్ రోడ్డు పనులను ప్రారంభించారు. అయితే గుత్తేదారులకు సకాలంలో నిధులు అందించకపోవడం వలన పనుల్లో జాప్యం జరిగింది. పైగా రాయచోటి నుండి సుండుపల్లెకు వచ్చే మార్గమధ్యంలో అటవీ ప్రాంతం ఉండడం వలన అటవీశాఖ అనుమతుల పేరిట దాదాపు ఏడాదికి పైగా ప్రజలను మభ్యపెట్టారు. అనుమతులు రాకపోవడం వలన పనులు ఆగిపోయాయి. ప్రధానంగా సుండుపల్లె రాచంవాండ్లపల్లె విద్యుత్ ఉపకేంద్రం నుంచి అనుంపల్లి అటవీ ప్రాంతంలో రహదారికి ఇరువైపులా మట్టి కోతతో ప్రధాన రహదారి నుంచి ఎదురుగా వాహనం వచ్చే సమయంలో పక్కకు దిగి వెళ్లాలంటే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రెండు వరుసల రహదారి మంజూరైన కారణంగా నిర్వహణ పనులు చేపట్టలేదు. దీంతో రహదారి అంచున భారీ కోతలు ఏర్పడ్డాయి. ఎట్టకేలకు అటవీశాఖకు ప్రత్యామ్నాయ భూమి చూపడంతో అనుంపల్లి-రాయచోటి మార్గంలోని అటవీ ప్రాంతంలో రహదారి పనులు పూర్తయ్యాయి. కానీ అనుంపల్లి-సుండుపల్లె అటవీ ప్రాంతంలో ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు. కనీసం రహదారి పక్కన మట్టి చదును చేసినా సమస్య తీరుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. సుండుపల్లె-దిగువగుల్లావాండ్లపల్లె నుంచి సుండుపల్లె విద్యుత్ ఉపకేంద్రం వరకు కూడా సిమెంటు రహదారి పనులు జరగాల్సి ఉంది. రహదారంతా అధ్వానంగా ఉంది. త్వరితగతిన రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజల ప్రయాణాన్ని సౌకర్యవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పింఛా వరకు వేస్తే:

ప్రస్తుతం రాయచోటి నుండి జీకేరాచపల్లె వరకు డబుల్ రోడ్డు పనులు అరకొరగా జరిగాయి. అయితే పింఛా వరకు డబుల్ రోడ్డు మంజూరు చేసి పుణ్యం కట్టుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. సుమారు 80పల్లెల ప్రజలు నిత్యం ప్రయాణించే రోడ్డు కావడంతో డబుల్ రోడ్డు మంజూరు చేస్తే రవాణాకు వీలుగా ఉంటుందని చెబుతున్నారు. పైగా సుండుపల్లె, తిరుపతి జిల్లా నుండి రోజుకు మూడు సార్లు బస్సుల రాకపోకలు జరుగుతున్నాయి. రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుంది. కూటమి ప్రభుత్వంలోనైనా ముందడుగు పడాలని, డబుల్ రోడ్డు పూర్తి కావాలని ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా రహదారి..



డబుల్ రోడ్డు పనులు అర్థాంతరంగా ఆగిపోవడం వలన రాయచోటికి పోవాలన్నా, రావాలన్నా ప్రయాణం నరకంగా మారింది. రహదారి ఇరువైపులా కోతకు గురి కావడం వలన ద్విచక్రవాహనం కిందికి దిగితే పడిపోవాల్సిన పరస్థితి ఉంది. వీలైనంత త్వరగా అటవీ ప్రాంతంలో డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయాలి.

\- చెన్నంశెట్టి వెంకట్రమణ, సుండుపల్లె

త్వరలో పనులు ప్రారంభం..

సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. చీఫ్ ఇంజనీర్ డబుల్ రోడ్డు పనులను తనిఖీ చేశారు. త్వరలో పనులు ప్రారంభించి సమస్యను పరిష్కరిస్తాము.

\- కుమార్‌బాబు, ఏఈ, ఆర్అండ్‌బీ



వర్షానికి కోతకు గురైన రహదారి



సుండుపల్లె-రాయచోటి మార్గంలో అసంపూర్తిగా వంతెన



శిథిలావస్థలో ఉన్న వంతెనపై ప్రయాణిస్తున్న వాహనం

రోళ్లబోడు బీట్‌లో కూంబింగ్



కూంబింగ్ చేస్తున్న అటవీశాఖ అధికారులు

సిద్దవటం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : సిద్దవటం రేంజ్ అటవీ సిబ్బంది శనివారం రోళ్లబోడు బీట్‌లోని పలు ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ ఎఫ్‌ఆర్వో మదన్‌మోహన్‌రెడ్డి సిద్దవటం అటవీ క్షేత్ర కార్యాలయంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత అరుదైన ఎర్రచందనం సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగా ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే అటవీశాఖకు తెలియజేయాలని సమీప గ్రామాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం ఎఫ్‌ఆర్వో కళావతి, గొల్లపల్లె సెక్షన్ డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ ఓబులేసు, ఫ్లైయింగ్ స్క్వాడ్ ఎఫ్ఎస్‌వో కాశిరెడ్డి, ఎఫ్‌బీవోలు గాయత్రి, ఆది విశ్వనాథ్, మధు, పెంచలరెడ్డి, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

భార్య మరణించిన వారం రోజులకే భర్త మృతి





పంద్రా మధు, అరుణ (ఫైల్)

రైల్వేకోడూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): అనారోగ్యం భార్య చనిపోయిన వారం రోజులకే భర్త మృతి చెందిన సంఘటన రైల్వేకోడూరు పట్టణంలోని బలిజవీధిలో చోటుచేసుకుంది. బలిజవీధిలో నివాసం ఉంటున్న పంద్రా అరుణ (58) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. గత శనివారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. భార్య చనిపోయిన రెండు రోజులకు భర్త పంద్రా మధు (65)కు తీవ్ర అస్వస్థతకు లోనవడంతో బంధువులు, కుటుంబ సభ్యులు చెన్నై ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన మధు శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. వివాహానికి ముందు కువైత్ వెళ్లిన మధు నానా కష్టాలు పడి తిరిగి వచ్చేశాడు. తర్వాత తన సొంత అక్క కూతురును వివాహం చేసుకున్నాడు. ఇద్దరు పిల్లలు కలిగారు. కొంత కాలం క్రితమే కూతురు వివాహం చేశాడు. రైల్వేకోడూరు పట్టణం లోని అంకమ్మనగర్‌లో కూల్‌డ్రింక్స్ షాపు నిర్వహించుకుంటూ జీవిస్తున్నాడు. ఈ మధ్య కాలంలోనే అతని భార్య అనారోగ్యం బారిన పడింది. ఇటీవల అతనికి కూడా కాళ్ల వాపు రాగా, చికిత్స చేయించుకుంటున్నాడు. మొదట భార్య చనిపోవడం, తర్వాత వారానికి భర్త చనిపోవడంతో ఇటు కుటుంబ సభ్యులు, అటు బంధువులు కుమిలిపోయారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు..



యువకుడి మృతదేహం

మదనపల్లె అర్బన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి):మదనపల్లె-కర్ణాటక సరిహద్దుల్లో శనివారం జరిగిన రోడు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందినట్లు తాలూకా ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. మృతుడు ప్రకాశం జిల్లా, పెద్దచెర్లోపల్లె మండలం, మురుగమీ గ్రామానికి చెందిన పి. ఎరికలయ్య కుమారుడు పెద్దిరెడ్డి పేరారెడ్డి (32)గా పోలీసులు గుర్తించారు. ఇతను బైక్‌పై బెంగళూరుకు వెళ్తతుండగా మదనపల్లె - రాయల్పాడు మధ్యలో బెంగళూరు నుంచి వస్తున్న కారు ఢీ కొట్టింది. స్థానికులు అతనిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పతికి తరలించగా పరీక్షించిన డాక్టర్లు మృతి చెందినట్లు తెలిపారు. వెంటనే శవపరీక్షల కోసం ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ మేరకు తాలూకా సీఐ కళా వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు..



శంకరయ్య మృతదేహం

ఒంటిమిట్ట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతిచెందారు. సిద్దవటం మండలం మోదిన్‌సాహెబ్‌పల్లెకు చెందిన శంకరయ్య(50) శుక్రవారం రాత్రి ఒంటిమిట్టలో సరుకులు తీసుకుని ఇంటికి వెళుతుండగా శ్రీరామ కల్యాణవేదిక వద్ద ప్రమాదం జరిగింది. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. . ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసులపై రాళ్ల దాడి కేసులో ఇద్దరి అరెస్టు

మదనపల్లె అర్బన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పేకాట కేంద్రంపై దాడి చేసిన పోలీసులపై రాళ్లు విసిరి తప్పించుకున్న కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు మదనపల్లె తాలూకా సీఐ కళా వెంకటరమణ తెలిపారు. వివరాలిలా.. మదనపల్లె మండలం, కోటావారిపల్లెలో మార్చి 16న పేకాట కేంద్రంపై స్పెషల్ పార్టీ పోలీసులు దాడి చేయగా, జూదరులు పోలీసులపై రాళ్లతో దాడి చేసి పారిపోయారు. ఈ దాడిపై తాలూకా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇప్పటిదాకా ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయకపోవడాన్ని శనివారం ఉదయం ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు సెట్ కాన్ఫరెన్స్‌లో ప్రస్తావించారు. ఈ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని తాలూకా సీఐని ఆదేశించారు. దీంతో కోటావారిపల్లె తాండాకు చెందిన మోహన్ నాయక్, శ్రీనా నాయక్‌ను ఆదివారం అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మున్నా నాయక్, ఆంజనేయులు నాయక్, రజనీ నాయక్, శివానాయక్, అజయ్ నాయక్, తరుణ్ నాయక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కేసులో మరి కొంతమంది ఉన్నట్లు వీడియోల్లో గుర్తించామని, వారిని కూడా అరెస్టు చేస్తామని సీఐ వివరించారు. ఎస్ఐ చంద్రమోహన్ పాల్గొన్నారు.

భార్య కనిపించడం లేదని ఫిర్యాదు

బి.కొత్తకోట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తన భార్య కనిపించడం లేదంటూ ఓ వ్యక్తి బి.కొత్తకోట పోలీసులను ఆశ్రయించాడు. పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన బత్తుల వాసు(35)కు 14 ఏళ్ల క్రితం సునీల అనే మహిళతో వివాహం అయింది. సందీప్, కీర్తిక వీరి సంతానం. ఈనెల 27న ఉదయం 7 గంటలకు ఇంటి నుంచి వెళ్లిన వాసు సాయంత్రం తిరిగి వచ్చేసరికి భార్య సునీలతో పాటు పిల్లలు కూడా కనిపించలేదు. దీంతో తన అన్న ఆంజనేయులుతో కలిసి చుట్టుపక్కల గాలించినా ఆచూకీ దొరకలేదు. ఈ మేరకు అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జీవన్‌గంగనాథ్ బాబు శనివారం తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి



మృతిచెందిన జింక

ములకలచెరువు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి):గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ జింక మృతి చెందింది. బురకాయలకోట సమీపంలోని టోల్‌గేట్ వద్ద రోడ్డు దాటుతున్న జింకను శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటన స్థలాన్ని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ షబీన్‌తాజ్ పరిశీలించి జింక కళేబరాన్ని ఖననం చేశారు.

రస్తాపై గృహ నిర్మాణం.. తహసీల్దారుకు ఫిర్యాదు



గ్రామస్థులు ఫిర్యాదు చేసిన నిర్మాణం

సిద్దవటం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పరపల్లెలో రస్తాకు కేటాయించిన మూడు సెంట్ల స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మిన్నారని గ్రామస్థులు సిద్దవటం తహసీల్దారు తిరుమలబాబుకు ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం సాయంత్రం ఆర్ఐ ప్రసాద్, పెద్దపల్లె ఇన్‌చార్జి వీఆర్వో కేశవులు పనులు నిలిపివేసి, సంబంధిత పత్రాలను తమ కార్యాలయానికి సమర్పించాలని నిర్మాణం చేపట్టిన వ్యక్తిని ఆదేశించినట్లు తహసీల్దార్ తెలిపారు.

మార్కెట్ యార్డులో అన్న క్యాంటీన్!



సర్వేయర్‌తో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి

పీలేరు రూరల్, జూన్ 28 (ఆంధ్రజోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి తెలిపారు. శనివారం సర్వేయర్‌తో కలిసి యార్డు ఆవరణలో క్యాంటీన్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2014 -19 మధ్య పీలేరులో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసినా వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ ప్రబంధ, వినోద్‌కుమార్, మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ హరి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలు చెల్లించాలి



గ్రూపు సభ్యులతో మాట్లాడుతున్న అధికారులు

నిమ్మనపల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): స్త్రీనిధి రుణాలు చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏజీ ఎం సంతోష్ హెచ్చరించారు. శనివారం అగ్రహారం పంచాయతీలో స్త్రీనిధి రుణాలు సక్రమంగా చెల్లించకపోవడంతో చింతపర్తి వారిపల్లి, నల్లగొండ, చెరువుముందరపల్లిలోని గ్రూపు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నవోదయ వీఓ కింద ఉన్న గ్రూపులు దాదాపు రూ.5.60 లక్షలు చెల్లించాలన్నారు. గతంలో ఇక్కడ సంఘమిత్రగా ఉన్న శారద సభ్యులు చెల్లించిన సొమ్మును దుర్వినియోగం చేయడంతో నవోదయ వీఓను బ్లాక్ లిస్టులో పెట్టామన్నారు. ప్రస్తుతం మండలానికి స్త్రీనిధి, ఉన్నతి నిధులు మంజూరయ్యాయని బకాయిలున్న గ్రూపు సభ్యులు సోమవారంలోగా చెల్లించాలని, లేని పక్షంలో చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ సాంబశివ, ఏపీఎం మురళి తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణతో గొర్రెల బరువు వృద్ధి



గొర్రెలకు నట్టల నివారణ మందు తాగిస్తున్న జేడీ గుణశేఖర్‌పిళ్లై

కలకడ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): నట్టల నివారణతో గొర్రెలు, మేకల బరువు వృద్ధి చెంది రైతులు ఆదాయం పొందవచ్చని పశుసంవర్ధకశాఖ జేడీ గుణశేఖర్‌పిళ్లై అన్నారు. పోతువారిపల్లెలో నట్టల నివారణ శిబిరాన్ని తనిఖీ చేసి గొర్రెలకు మందు తాగించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ వచ్చే నెల 10వ తేదీ వరకు నట్టల నివారణ కార్యక్రమం ఉంటుందని గొర్రెలు, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి కేటాయించిన రూ.74 వేల డోసుల మందును సకాలంలో వేసి లక్ష్యాలను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఫలితాల నిర్ధారణ కోసం 10-14 రోజుల లోపు పేడ పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో ఏడీ కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సింగిల్ విండోల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీకి లైన్ క్లియర్

- జిల్లాలో 13 సొసైటీల జాబితాలు విడుదలకు సిద్ధం
- ఏకాభిప్రాయం లేక 28 సింగిల్ విండోలు పెండింగ్
- మదనపల్లె, తంబళ్లపల్లె, రాజంపేటల్లో అన్నీ పెండింగ్

కలికిరి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాల్లో నామినేటెడ్ పదవుల భర్తీకి జాబితా సిద్ధమయ్యింది. జిల్లాలో 41 సింగిల్ విండోలుండగా, కేవలం 13 సొసైటీలకు మాత్రమే మోక్షం లభించింది. ఏకాభిప్రాయ సాధన లేకపోవడంతో ఇంకా 28 సొసైటీలు నియామక ప్రక్రియకు నోచుకోలేదు. పీలేరు నియోజకవర్గంలో అన్ని సొసైటీలకు పాలకవర్గాల జాబితా సిద్ధంగా ఉంది. రాయచోటి, కోడూరు నియోజకవర్గాల్లో పాక్షికంగా నియామకాలు జరగగా, మదనపల్లె, తంబళ్లపల్లె, రాజంపేట నియోజకవర్గాల్లో ఒక్కటంటే ఒక్క సొసైటీ కూడా నామినేటెడ్ పదవికి నోచుకోలేదు. ప్రస్తుతానికి 13 సొసైటీలకు సంబంధించిన జాబితాలను జిల్లా సహకార శాఖ అధికారులు ప్రభుత్వం నుంచి శనివారం అందుకున్నారు. ప్రతి సింగిల్ విండోకు ఒక చైర్మన్, ఇద్దరు డైరెక్టర్ల వంతున ప్రతిపాదించిన జాబితాల్లోని పేర్లను మరొకసారి పరిశీలించి సంబంధిత ఎమ్మెల్యే ఆమోదం పొంది, వెంటనే రాష్ట్ర సహకార శాఖ కార్యాలయానికి పంపాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిసింది.. జాబితాల్లో కూడా స్టేటస్ అనే చోట యాక్టివ్, రెడీ టు రిలీజ్ అని చూపిస్తోంది. జిల్లాలో ఆరు సింగిల్ విండోలున్న పీలేరు నియోజకవర్గంలోని ఆరింటికీ ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. రాయచోటిలో నాలుగు సొసైటీలకు, కోడూరులో మూడింటికి మాత్రం జాబితాలు సిద్ధమయ్యాయి. మార్కెట్ కమిటీల నియామకాల్లో కూడా వెనుకబడిన మదనపల్లె, తంబళ్ళపల్లె, రాజంపేట నియోజకవర్గాల్లో ఒక్క సొసైటీ కూడా నామినేటెడ్ పదవులకు నోచుకోలేదు. టీడీపీ వర్గ విభేదాలతో సతమతమవుతున్న ఈ మూడు నియోజకవర్గాల్లో నామినేటెడ్ పోస్టుల నియామకాలకు తీవ్ర ఆలస్యం జరుగుతోంది.

నామినేటెడ్ పేర్ల వివరాలు

పీలేరు నియోజకవర్గంలోని పీలేరు సొసైటీకి చైర్మన్‌గా వైరెడ్డెప్ప రెడ్డి, డైరెక్టర్లుగా ఎ.పుల్లయ్య, ఎస్.అమానుల్లాలు నియామకం కానున్నారు. కలికిరి సింగిల్ విండోకు చైర్మన్‌గా నల్లారి చంద్రకుమార్ రెడ్డి, డైరెక్టర్లుగా జె.సుబ్బయ్య, ఎస్.అల్లాబక్ష, గుర్రంకొండకు చైర్మన్‌గా ఎ.ఎల్.ఎన్. మూర్తిరావు, డైరెక్టర్లుగా ఎంఎస్ సలార్ సాహెబ్, ఎస్.సత్యనారాయణ రెడ్డి, కలకడకు ఎం.వెంకట్రమణ నాయుడు చైర్మన్‌గా, ఎం.వెంకట్రమణ, బి.గిరిజమ్మ డైరెక్టర్లుగా, కేవీ పల్లెకు ఎస్.సురేష్‌కుమార్ రెడ్డి చైర్మన్‌గా కె.వెంకట్రమణ, డి.నారాయణ నాయుడు డైరెక్టర్లుగా, వాయల్పాడు సొసైటీకి కె.కృష్ణా రెడ్డి చైర్మన్‌గా, పి.మొహిద్దీన్ ఆలీఖాన్, ఎ.మధు డైరెక్టర్లుగా నియామకం కానున్నారు. కోడూరు నియోజకవర్గంలోని వీపీఆర్ కండ్రిగ సొసైటీకి చైర్మన్‌గా డి.కృష్ణంరాజు, డైరెక్టర్లుగా సి.వెంకట్రామయ్య, ఎం.నరసింహులు, ఆర్ఆర్ పురం సొసైటీకి టి.సుబ్రమణ్యం చైర్మన్‌గా బి.చంద్రయ్య, కె.మునీంద్ర డైరెక్టర్లుగా, చిట్వేలుకు మద్దిన సుమిత్ర చైర్‌పర్సన్‌గా, జి.నాగరాజ, ఎం.వెంకట్రమణ డైరెక్టర్లుగా నియామకాలు పొందారు. రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం మండలంలోని సరస్వతిపల్లె సొసైటీకి జి.సురేంద్ర రెడ్డి చైర్మన్‌గా, పి.నాగేంద్ర, పి.నాగరాజ డైరెక్టర్లుగా లక్కిరెడ్డిపల్లె మండలంలోని మద్దిరబావుల సొసైటీకి బి.దేవేంద్ర రెడ్డి చైర్మన్‌గా జి.రెడ్డెయ్య, బి.బాబాఫక్రుద్దీన్ డైరెక్టర్లుగా, రామాపురం మండలంలోని కొలిమివాండ్లపల్లె సొసైటీకి ఎ.భాస్కర్ రెడ్డి చైర్మన్‌గా, ఎన్.సహదేవ రెడ్డి, సి.చంద్రశేఖర్, పి.ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్లుగా, గాలివీడు మండలంలోని నూలివీడు ప్యాక్స్‌కు పి.ప్రభాకర్ రెడ్డి చైర్మన్‌గా, పి.మిట్టేనాయక్, బి.లోకేశ్వర డైరెక్టర్లుగా నియమితులు కానున్నారు.

హార్సిలీహిల్స్‌ను 'పతంజలి'కి అప్పగిస్తే ఉద్యమం

- కాంగ్రెస్, సీపీఐ నేతల హెచ్చరిక



హార్సిలీహిల్స్‌లో మాట్లాడుతున్న నాయకులు

బి.కొత్తకోట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వెల్‌నెస్‌సెంటర్ పేరుతో హార్సిలీహిల్స్‌ను పతంజలి సంస్థకు అప్పగిస్తే ఉద్యమిస్తామని కాంగ్రెస్, సీపీఐ నాయకులు స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం పతంజలి అధి నేత, యోగా గురువు బాబా రాందేవ్ తన బృందంతో కలిసి హార్సిలీ హిల్స్‌ను సందర్శించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానం మేరకు హార్సిలీహిల్స్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ లోని పలు పర్యాటక కేంద్రాలను పరిశీలిస్తున్నామని, ఈ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో వెల్‌నెస్ సెంటర్‌ను నెలకొల్పుతామని ప్రకటించారు. దీనిపై ఆగ్రహించిన మదనపల్లె కాంగ్రెస్ ఇన్చార్జి రెడ్డిసాహెబ్, సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు శనివారం హార్సిలీహిల్స్‌కు చేరుకొని పతంజలి సంస్థకు కేటాయించాలని భావిస్తున్న స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాందేవ్ బాబాపై తీవ్ర విమర్శలు చేశారు. హార్సిలీహిల్స్‌లో వున్న అటవీసంపదపై కన్నేసిన రాందేవ్‌బాబా వెల్‌నెస్ యోగాకేంద్రం స్థాపన పేరుతో రూ.కోట్ల విలువైన భూమిని కాజేయాలని చూస్తున్నారని, అదే జరిగితే పేదల ఊటీ హార్సిలీహిల్స్‌ను పేదలకు దూరం చేసినట్టేనని ఆరోపించారు. అంతర్జాతీయ స్థాయి వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు వల్ల పేదలకు ఏం ప్రయోజనం జరగదని, ఆర్థికంగా బలిసిన వ్యక్తులు అవాంఛనీయ కార్యకలాపాలు చేసేందుకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు. హార్సిలీహిల్స్ రేవ్ పార్టీల కు, పాశ్చాత్య కల్చర్‌కు నిలయంగా మారుతుందని, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల సహకారంతో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మనోహర్‌రెడ్డి, మురళి, తంబయ్యశెట్టి పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి : డీసీహెచ్ఎస్



ప్రభుత్వాస్పత్రిలో ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ ఆంజనేయులు

తంబళ్లపల్లె, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని డీసీహెచ్ఎస్ ఆంజనేయులు ఆదేశించారు. శనివారం తంబళ్లపల్లె ప్రభుత్వాస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ రికార్డులు, ఫార్మసీ, మందుల స్టాక్ రిజిస్టర్లు, పారిశుధ్యం పరిశీలించి ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, బాలింతల వార్డు, రక్త పరీక్షల ల్యాబ్, ఎక్స్‌రే విభాగాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇన్‌పేషెంట్లతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. రోజుకు ఎన్ని ఓపీలు చూస్తున్నారు..? ఎంతమందికి రక్త పరీక్ష లు చేస్తున్నారు.? ఏఏ పరీక్షలు చేస్తున్నారు.? అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశమై ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు, అవసరమైన పరికరాలు, మెరుగైన వైద్య సేవలు అందించడానికి కావాల్సిన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. డీసీహెచ్ ఎస్ మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో గుండెపోటు బాధితులకు అత్యవసర వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఖరీదైన గుండెపోటు నివారణ ఇంజక్షన్‌ను ప్రభుత్వాస్పత్రుల్లో ఉచితంగా అందిస్తున్నారన్నారు. వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆస్పత్రికి వచ్చే అత్యవసర కేసులపై దృష్టి సారించి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వాస్పత్రికి వచ్చే గర్భిణులకు సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట వైద్యాధికారి తేజస్విని, వైద్యులు విక్రాంత్‌రెడ్డి, మహేష్ రాజు, హెడ్ నర్సు గ్లోరి లిటిల్ ఫ్లవర్, సిబ్బంది బాలాజి, చంద్రమోహన్ పాల్గొన్నారు.

పోలీసు కస్టడీలో దొంగ

● 8 తులాల బంగారు నగల రికవరీ

కడప క్రైం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): నగరంలోని చిన్నచౌకు పోలీసుస్టేషన్ పరిధిలో చోరీలకు పాల్పడిన దొంగను కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు ఒకరోజు కస్టడీలోకి తీసుకుని విచారించారు. చిన్నచౌకు సీఐ ఓబులేసు ఆధ్వర్యంలో ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి దొంగను విచారించి 8 తులాల బంగారు నగలను రికవరీ చేశారు. ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి వివరాల మేరకు... నగరంలోని చిలకలబావి ప్రాంతానికి చెందిన షేక్ అక్బర్ ఆలీ ఎలక్ట్రీషన్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడని, వ్యసనాలకు బానిసై ఈజీమనీ కోసం దొంగతనాలకు పాల్పడేవాడన్నారు. ఈనెల 7వ తేదీన దొంగను అరెస్టు చేసి నాలుగు తులాల బంగారు నగలు స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించినట్లు తెలిపారు. పలు చోరీ కేసుల్లో అక్బర్ నుండి రికవరీ చేసేందుకు తదుపరి దర్యాప్తు కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో జడ్జి దొంగను ఒకరోజు కస్టడీకి అనుమతించగా విచారించి 8 తులాల బంగారు నగలను రికవరీ చేశామన్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచడంతో రిమాండుకు తరలించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు దొంగ నుండి 12 తులాల బంగారు నగలు రికవరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రైల్వేస్టేషన్ సంపులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

జమ్మలమడుగు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు శేషారెడ్డి పల్లి వెళ్లే దారిలో రైల్వేస్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి(30) నీళ్ల సంపులో పడి మృతి చెందాడు. మృతిచెందిన వ్యక్తి బుధవారం డెమో రైలులో వచ్చి రైల్వేస్టేషన్ వద్ద దిగి మూడు రోజుల నుంచి ఆ ప్రాంతంలో సంచరించినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మూడు రోజుల నుంచి ఆ ప్రాంతంలో తిరుగుతున్నట్లు అక్కడ పనిచేస్తున్న రైల్వేస్టేషన్ సిబ్బంది తెలుపగా ఆ దిశగా విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అయితే మృతుడు శుక్రవారం రాత్రి నీళ్ల సంపులో పడి ఉండొచ్చని, మృతుడి ఆచూకీ కోసం విచారిస్తున్నట్లు తెలిపారు. మృతుడు ఎర్రని చొక్కా, నల్లప్యాంటు ధరించాడని, లైటుగా గడ్డం ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

యువతిపై అత్యాచారం

● పోలీసుల అదుపులో నిందితులు

దువ్వూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌మెయిల్ చేసి ఓ యువతిపై అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దువ్వూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన వేణు అనే యువకుడు మాయమాటలు చెప్పి యువతిని రహస్య ప్రదేశానికి పిలుపించుకుని అత్యాచారం చేశాడు. ఆ సమయంలో యువతిని నగ్నంగా ఫోటోలు తీసి శాడిజంతో ప్రవర్తించాడు. అంతటితో ఆగక వేణు తన స్నేహితుడు కార్తీక్‌కు ఆలస్యంగా ఈ విషయాన్ని తెలిపి సదరు వీడియోలు అతనికి కూడా చూపించాడు. కార్తీక్ ఇదే ధోరణిలో ప్రవర్తించి యువతి పట్ల బ్లాక్‌మెయిల్‌కు పాల్పడి రహస్య ప్రదేశానికి పిలిపించుకుని అత్యాచారం చేశాడు. ఈ విషయం ఎవరితోనైనా చెబితే వీడియోలు బయటపెట్టడంతో పాటు చంపుతామని బెదిరించాడు. ఈ విషయాన్ని బాధిత యువతి ఆలస్యంగా పోలీసులకు తెలిపింది. ఈ మేరకు పోలీసులు శనివారం వేణు, కార్తీక్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఖైదీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

● కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రావు

కడప క్రైం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కడప కేంద్ర కారాగారంలో ఖైదీల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కారాగారం సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రావు అన్నారు. కడప సెంట్రల్ జైల్లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కడప కేంద్ర కారాగారంలో ప్రస్తుతం రిమాండ్ ఖైదీలు, శిక్ష పడిన ఖైదీలతో కలిపి 591 మంది ఉన్నారన్నారు. కడప కేంద్ర కారాగారంతో పాటు రాష్ట్రంలోని వివిధ కేంద్ర కారాగారాలకు సబ్బులను ఇక్కడి నుంచే తయారు చేసి పంపిస్తామన్నారు. ఇక్కడున్న స్టీలు ఫ్యాక్టరీలో దాదాపు 80మంది ఖైదీలు పని చేస్తున్నారని, అలాగే టైలరింగ్‌లో 40మంది, పెట్రోలు బంకులో 12మంది, క్లీనింగ్ బ్యాచ్ 60మంది మొత్తం 300మందికి పైగా వివిధ కేటగిరిల్లో పనిచేస్తున్నారన్నారు. ఖైదీలకు రోజుకు స్కిల్ ఉన్న వారికి రూ.200, సెమీ స్కిల్ ఉన్న వారికి ఒక కేటగిరిలో రూ.180, సెమీ ఓపెన్ జైలు వారికి రూ.160 చెల్లిస్తామని, ఆ డబ్బులను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

11 నుంచి పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు

కడప ఎడ్యుకేషన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): యోగి వేమన విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల్లో ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఏపీఈఏడీ, ఎంసీఏ రెండో సెమిస్టర్ విద్యార్థులకు జూలై 11నుంచి పరీక్షలు నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కేఎస్‌వీ కృష్ణారావు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ పరీక్షలు ఉంటా యన్నారు. పరీక్షల పూర్తిస్థాయి టైం టేబుల్ విద్యార్థులు చదువుతున్న కళాశాలల నుంచి పొందాలని ఆయన తెలిపారు.

శవాన్ని పూడ్చలేని దుస్థితిలో.. ఆలంఖాన్‌పల్లె శ్మశాన వాటిక

● తక్షణమే శ్మశానవాటికలో ఉన్న డ్రైనేజీ నీటిని తొలగించాలి

● లేనిపక్షంలో జాతీయ రహదారిని దిగ్బంధిస్తాం

● శవంతో రాస్తారోకో చేసిన సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు



స్థలం లేకపోవడంతో బురదనీటిలోనే శవాన్ని పూడుస్తున్న దృశ్యం

కడప మారుతీనగర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): చనిపోయిన శవాన్ని పూడ్చలేని దుస్థితిలో ఆలంఖాన్‌పల్లె శ్మశానవాటిక డ్రైనేజీ మురికినీరు, కంపచెట్లు.. జమ్ము, పిచ్చిమొక్కలతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతోందని సీపీఐ నగర కార్యదర్శి ఎస్.వెంకటశివ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్మశానంలో శవాన్ని పూడ్చేందుకు ఆరడుగుల జాగా కోసం వెతుకులాడుకునే పరిస్థితి దాపురించడం దారుణమన్నారు. గ్రామంలోని డ్రైనేజీ మురికినీటిని శ్మశానంలోకి మళ్లించడంతో మొత్తంగా మురికినీటి కుంటగా మారిందన్నారు. ఆ మురికినీటికి తోడు కంపచెట్లు, జమ్ము, పిచ్చిమొక్కలు నిండుకుని శవాన్ని శ్మశానంలోకి తీసుకెళ్లలేక పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. పాలకులు మారుతున్నా ఆలంఖాన్‌పల్లె శ్మశానం దుస్థితి ఏమాత్రం మారకపోగా మరింత క్షీణదశకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక 49వ డివిజన్ ఆలంఖాన్‌పల్లె దళితవాడకు చెందిన పిడుగు రమేశ్ గుండెపోటుతో చనిపోయారు. ఈయన మృతదేహాన్ని పూడ్చడానికి వీలులేని దుస్థితిలో శ్మశాన వాటిక తయారైంది. ఈ నేపథ్యంలో సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో రమేశ్ మృతదేహంతో శ్మశానవాటిక వద్ద ఉన్న జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా శ్మశానవాటికలో సరైన మౌలిక సదుపాయాలు లేవన్నారు. గతంలో వైసీపీ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా ఏమాత్రం స్పందించకపోవడం దారుణమన్నారు. ఎన్నికల ముందు మాత్రం ఓట్ల కోసం హామీలివ్వడం.. వాటిని గాలికొదిలేయడం పాలకులకు పరిపాటిగా మారిందన్నారు. రెండు సంవత్సరాలుగా కలెక్టర్, నగరపాలక కమిషనర్, ఎమ్మెల్యేల దృష్టికి శ్మశానవాటిక సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదన్నారు. శ్మశానం రెండు వైపులా సాగు భూములు వెంచర్లుగా మారిన నేపథ్యంలో సమస్య మరింత జటిలమైందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నగర నాయకులు నరసింహారావు, చెంచయ్య, భాగ్యలక్ష్మి, భరత్, అరుణ్‌కుమార్, శ్రీనివాసులు కేశవ్, ప్రసన్న, రాజేష్, చెంద్రాయుడు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



చనిపోయిన శవంతో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు

పరిశుభ్రతే మనందరి బాధ్యత

● తెల్లవారుజామునే ఇంటింటా చెత్త సేకరణ జరిగి తీరాలి : డీపీవో రాజ్యలక్ష్మి



మైనార్టీ కాలనీలో చెత్త సేకరణను పరిశీలిస్తున్న డీపీవో రాజ్యలక్ష్మి

చెన్నూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): పరిశుభ్రత ప్రజలను, ఊరిని ఆరోగ్యంగా చేస్తుందని, అందుకోసం గ్రామ పంచాయతీ సిబ్బంది ఉదయం 6గంటలకే ఇంటింటి నుంచి చెత్త సేకరణ చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి అన్నారు. చెన్నూరు పట్టణంలో శనివారం ఉదయం చెత్త సేకరణ కార్యక్రమాన్ని డీపీవో పరిశీలించారు. అలాగే చెన్నూరు నుండి హైలెవెల్ వంతెన మీదుగా కొండపేట వెళ్లే దారిలో గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుక వైపు పెన్నానదీ తీరం వెంబడి నిల్వ ఉన్న చెత్త దిబ్బలను పరిశీలించారు. అక్కడ సమీపంలో ఉన్న శివాలయానికి మంచి సిమెంటు రోడ్డు వేశారు కాబట్టి ఇక రాకపోకలకు ఇదే దారి ఉంటుందని, ఆలయానికి వెళ్లేవారు రోడ్డుకిరువైపులా ఉన్న చెత్త కుప్పలను, వ్యర్థాలను చూసి ముక్కుమూసుకుని వెళ్లకుండా భక్తితో వెళ్లాలంటే అందుకు తగ్గ వాతావరణం ఉండాలన్నారు. ఈ వాతావరణం పరిశుభ్రతతోనే సాధ్యమన్నారు. కావున అక్కడ చాలాకాలంగా నిల్వ ఉన్న చెత్త కుప్పలన్నీ పూర్తిస్థాయిలో తొలగించి అక్కడ మొక్కలు నాటి అందమైన బాటగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే తూర్పువీధి మైనార్టీ కాలనీలో డీపీవో పలు గృహాల వద్దకు వెళ్లి తడి, పొడి చెత్తను వేరు చేసి తమ సిబ్బందికి అందించాలని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్‌మోహనరావు, డిప్యూటీ ఎంపీడీవో సురేశ్‌బాబు, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఆలయ స్థలం ఆక్రమించారు

● తహసీల్దార్‌కు అంకాళమ్మ గూడూరు గ్రామస్థుల వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రజలు

సింహాద్రిపురం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంకాళమ్మ గూడూరులో వెలసిన అంకాళమ్మ దేవాలయ స్థలాన్ని ఆక్రమించారని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు తెలిపారు. ఈ మేరకు శనివారం వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సాయినాథరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబరు 392-ఎలో 2.77 ఎకరాల స్థలం పూర్వం నుండి అంకాళమ్మ దేవాలయానికి చెందినదని, తిరునాళ్ల సమయంలో చింత వనంలో అంగళ్ల ఏర్పాటుకు, అన్నదాన కార్యక్రమాలకు, వచ్చిన భక్తులు చెట్ల కింద సేదతీరడానికి, వాహనాల పార్కింగ్‌కు వినియోగించేవారన్నారు. గతంలో ఎద్దుల బండ్లపై భక్తులు వచ్చేవారని, ఈ ఎద్లు చింతవనంలో చెట్ల కింద సేద తీరేవన్నారు. ప్రస్తుతం ఈ స్థలాన్ని మరింత మెరుగు పరిచేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు ప్రయత్నాలు సాగించగా గ్రామానికి చెందిన కొందరు ఆ స్థలం తమది అంటూ అభ్యంతరం తెలిపే ప్రయత్నం చేశారన్నారు. ఆలయ భూమి ఆక్రమణ కాకుండా చూడాలని అంకాళమ్మ గూడూరుతో పాటు కడపనాగయ్యపల్లి, బొజ్జాయపల్లి తదితర గ్రామాల ప్రజలు, భక్తులు తరలి వచ్చి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ భూమికి సంబంధించిన రికార్డులు పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కాశినాయన, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్త ఉప్పలూరు గ్రామానికి చెందిన దారిబోయిన రంగమ్మ(57) పాముకాటుకు గురై చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు బాధిత కుటుంబీకులు, గ్రామస్థులు తెలిపారు. వారి వివరాల మేరకు... బుధవారం వేపకాయలు ఏరుకుంటుండగా పాము కాటు వేసిందని, ఆ వెంటనే రామాయపల్లెలో నాటువైద్యం చేయించి అనంతరం చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిందని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం మృతురాలి భర్త వెంకట్రామయ్య కూడా చేపల వేటకు వెళ్లి సగిలేరులో పడి చనిపోయాడు.

డిగ్రీ 2, 4, 6 సెమిస్టర్ల పరీక్ష ఫలితాలు విడుదల

కడప ఎడ్యుకేషన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): యోగివేమన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల డిగ్రీ హానర్స్ పరీక్ష ఫలితాలను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కేఎస్వీ కృష్ణారావుతో కలిసి తన చాంబర్‌లో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా బీఏ, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీకాం, బ్యాచిలర్ ఆఫ్ వొకేషనల్ కోర్సుల 2, 4, 6 సెమిస్టర్ల పరీక్షలను 80 కళాశాలల నుంచి 55 కేంద్రాలలో నిర్వహించామన్నారు. రెండో సెమిస్టర్ అన్ని కోర్సులకు కలిపి 6679 మంది పరీక్షలకు హాజరుకాగా 3843 మంది ఉత్తీర్ణుల య్యారని, నాలుగో సెమిస్టర్‌లో బీఏ, బీబీఏ, బీసీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల విద్యార్థులు 5902 మంది హాజరు కాగా 3857 మంది, డిగ్రీ అన్నిగ్రూపుల ఆరో సెమిస్టర్ పరీక్షలకు 4883 మంది హాజరు కాగా 4802 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ సహాయ అధికారులు డాక్టర్ సుబోష్‌చంద్ర, డాక్టర్ గణేష్‌నాయక్ పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తి అరెస్టు



చెన్నూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు లక్ష్మీనగర్‌కు చెందిన అన్నవరం సుబ్బరాయుడును కత్తితో దాడి చేసిన సంఘటనలో శనివారం అరెస్టు చేసినట్లు సీఐ క్రిష్ణారెడ్డి తెలిపారు. ఖాజీపేట మండలం చెముళ్లపల్లెకు చెందిన ములపాల సంతోష్‌కుమార్ గత నెల 28వ తేదీన వ్యక్తిగత పని మీద చెన్నూరు వచ్చారని, ఈ క్రమంలో పాత కక్షల ను మనసులో పెట్టుకున్న అన్నవరం సుబ్బరాయుడు కత్తి తో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. నెలరోజులుగా తప్పించుకుని తిరుగుతున్న సుబ్బరాయుడు ను స్థానిక కొత్తరోడ్డులో అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎన్ఐఎస్‌డీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లలిత



ప్రొఫెసర్ లలితకు ఆర్డర్‌ను అందజేస్తున్న వీసీ శ్రీనివాసరావు

కడప ఎడ్యుకేషన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్ విభాగంలో జెరియాట్రిక్ కౌన్సెలింగ్‌పై అడ్వాన్స్ కోర్సు మాడ్యుల్‌ను సిద్ధం చేయడానికి ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీలో సభ్యురాలిగా యోగి వేమన విశ్వవిద్యాలయం సైకాలజీ శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ కె.లలితకు చోటు లభించింది. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ (ఎన్ఐఎస్‌డీ) సంస్థ వృద్ధుల కోసం మాడ్యుల్‌లను సిద్ధం చేయనుంది. అడ్వాన్స్ కోర్సు అయిన జెరియాట్రిక్ కౌన్సెలింగ్ కోసం సమగ్ర కోర్సు పాఠ్యాంశాలు, మాడ్యూళ్లను అభివృద్ధి చేసే లక్ష్యానికి అనుగుణంగా చైర్మన్‌తో పాటు ఆరుగురు సభ్యులు గల స్టీరింగ్ కమిటీని నామినేట్ చేసింది. చైర్మన్‌గా ఎన్ఎస్ఐడీ డిప్యూటీ డైరెక్టర్ (సీనియర్ సిటిజన్ డివిజన్) డాక్టర్ హెచ్.సి.శ్రీధర్ చెన్నకశవ రంగారెడ్డితో పాటు వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులతో కూడిన కమిటీలో వైవీయూ నుంచి డాక్టర్ లలిత పని చేయనున్నారు. ఇప్పటికే ఉన్న జాతీయ నైపుణ్య చట్రాలకు అనుగుణంగా కంటెంట్‌ను రూపొందించడం, తగిన అధ్యయన సామాగ్రి, అభ్యాస వనరులు అంచనా పద్ధతులను సిఫార్సు చేస్తారు. స్టీరింగ్ కమిటీ పదవీకాలం కోర్సుమాడ్యుల్స్ చివరిగా పూర్తిచేసి సమర్పించే వరకు ఉంటుందని ఎన్ఎస్ఐడీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ హెచ్.సి.శ్రీధర్ చెన్నకేశవ రంగారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ప్రొఫెసర్ డాక్టర్ లలితకు ఎన్ఐఎస్‌డీ స్టీరింగ్ కమిటీలో చోటు దక్కడం ప్రశంసనీయమని వైవీయూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, కుల సచివులు ఆచార్య పి.పద్మ, సైకాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.లాజర్, సహచర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

శ్రావణ మాసోత్సవాల సందర్భంగా టెండర్లు

చక్రాయపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): గండి వీరాంజనేయస్వామి దేవస్థానంలో వచ్చే నెల 25 నుంచి ప్రారంభంకానున్న శ్రావణ మాసోత్సవాల సందర్భంగా సీల్డ్ టెండర్లు, బహిరంగవేలం నిర్వహించ నున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, చలువపందిళ్లు, బారీకేడ్ల ఏర్పాట్లు, ఫొటోలు, వీడియోలు రికార్డింగ్, స్వాగత ఆర్చిలు, ప్రత్యేక భజంత్రీలుఏర్పాట్లకు సంబంధించి సీల్డ్ టెండర్లు, దేవస్థానఆవరణలో తాత్కాలిక అంగళ్లు పెట్టుకొని వ్యాపారం చేసుకునేందుకు బహిరంగవేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. జూలై 2వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు బహిరంగ వేలం ఉంటుందని తెలిపారు. అలాగే అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు ధర్మకర్త మండలి సమావేశం ఉంటుందని తెలిపారు.

ఉపాధి కూలీల మస్టర్లు తనిఖీ

చెన్నూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొక్కిరాయపల్లె గ్రామ పంచాయితీ పరిధిలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో కిరణ్‌మోహన్‌రావు శనివారం పరిశీలించారు. అలాగే పనులు ఎలా జరుగుతున్నాయి, అక్కడ కూలీలకు ఇబ్బందికర పరిస్థితులున్నాయా, లేవా అని చూడడం జరిగింది. లాగే ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారు, ఎన్ని గంటల పాటు పనిచేస్తుఆన్నారు. వీరిలో వృద్దులు, వికలాంగులు, గర్భవతులు,బాలింతలు ఏమైనా ఉన్నారా లాంటి విషయాలపై పరిశీలించారు. ఉదయమే ఉపాధి పనులకు వచ్చి 11గంటలకల్లా పనులు పూర్తి చేసుకుని వెళ్లాలని ఎంపీడీవో కూలీలకు సూచించారు. అలాగే గర్భవతులు కానీ, బాలింతలను కానీ వారు ఉపాధి కూలీలుగా ఉన్నప్పటికీ వారి ఆరోగ్య రీత్యా పనులకు పిలవరాదని సూచించారు. ఒకవేళ వస్తే ఆరోగ్య సమస్యలు వస్తే ఇబ్బంది ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లుపాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

కడప ఎర్రముక్కపల్లె, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం జలాశయం నుంచి కేసి కెనాల్, ఎస్ఆర్‌బీసీ, వెలుగోడులకు నీరిచ్చి రైతాంగాన్ని కాపాడాలని వైసీపీ నేత,రెడ్యం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కడప నగరం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం జలాశయంలో 841 అడుగులకు చేరితే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు ఇవ్వచ్చునికానీ నిబంధన మేర శ్రీశైలంలో 854 అడుగులకు నీరు చేరిన వెంటనే కేసీ కెనాల్, ఎస్ఆర్‌బీసీ, వెలుగోడులకు తక్షణం నీరు ఇవ్వాలని ఉన్నప్పటికి శ్రీశైలంలో 867 అడుగుల మేర నీరు చేరినా కూటమి ప్రభుత్వం నీరు విడుదల చేయకపోవడం రైతాంగ వ్యతిరేక చర్య అని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు సింగమాల వెంకటేశ్వర్లు, ఇరగంరెడ్డి, పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కడప సెవెన్ రోడ్స్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లు రద్దుచేయాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని కోరుతూ 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు తెలిపాయి. శనివారం స్థానిక హోచిమిన్ భవన్ ఏఐటీయూసీ ఆఫీస్‌లో కార్మిక, రైతు వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల వలన కార్పొరేట్ల లాభాలు పెరిగి,కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలులో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు పది గంటల పని విధానం ముందుకు తెచ్చారన్నారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.వేణుగోపాల్, కె.శ్రీనివాసులురెడ్డి, కేసీ బాదుల్లా, మల్లికార్జున,మద్దిలేటి వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

కడప క్రైం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : ప్రతి శని వారం రోడ్డు భద్రతపై ప్రజల కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయప్రవీణ్, ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్య మవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ల పరిధిల్లో జిల్లాపోలీసు అధికారులు ప్రజలకు రోడ్డుభద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైకులు నడిపే వారు కచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా ఓవర్‌స్పీడ్, ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్ల కుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయ రాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

దళారుల మోసాల నుంచి రైతులను కాపాడాలి

ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డి, పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : దళారుల మోసాల నుంచి రైతులను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని అమరావతి కల్యాణ మండపంలో నిర్వహించిన కమలాపురం మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మార్కెట్‌యార్డు కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి నూతన మార్కెట్‌యార్డ్ కమిటీ మెంబర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ వ్యాపారులు ఇష్టమొచ్చినట్లు తూకాలు వేసుకుంటున్నారని రైతు నుంచి 75 కేజీలు రావాల్సి ఉంటే 80 కేజీలు కూడా వేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలా రైతులు మోసపోయిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల వద్ద నుంచి శనగలు 50 కేజీలకు 54 కేజీలు వేసుకున్నట్లు తెలిసిందన్నారు. నియోజకవర్గంలో ఎక్కువ శాతం రైతులు ఉన్నారని న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు హరిప్రసాద్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లేశ్వర్ రాయల్, ఏడీఏ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.
కాగా కమలాపురం మార్కెట్‌యార్డు డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన చావలి వెంకటసుబ్బయ్యను అభిమానులు సన్మానించారు.



మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి



కమలాపురం మార్కెట్‌యార్డు డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన చావలి వెంకటసుబ్బయ్యను సన్మానిస్తున్న మిత్రబృందం

మోదీ నాయకత్వంలో అభివృద్ధిపథంలో భారత్

చక్రాయపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధిపథంలో పయనిస్తోందని బీజేపీ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా చక్రాయపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం గ్రామంలో కరపత్రాలు పంచుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజారెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, జిల్లా బీజేపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు దొంతు సుమన్, బీజేవైఎం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వై.రవియాదవ్, మండల కార్యదర్శులు టీసీ గంగిరెడ్డి, వై.రామాంజనేయులురెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మద్దిక వేమారెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో సృజనాత్మకత శక్తి పెంపొందించాలి

లింగాల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి)!: విద్యార్థులలో చదువుతో పాటు వారిలో దాగున్న సృజనాత్మకత శక్తి పెంపొందించేలా, బోధనలు ఉండాలని ఎంఈఓ రామకృష్ణయ్య అన్నారు. ఎగువలింగాల ప్రాథమిక పాఠశాలలో శనివారం 1వ తరగతి విద్యార్థులకు పాఠశాల సంసిద్ధత మేళ నిర్వహించారు. ఈ మేళాలో విద్యార్థుల సామర్థ్యాలను వివిధ రకాల అంశాల వారీగా పరీక్షించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, కో-ఆర్డినేటర్ కిరణ్‌కుమార్, స్టేట్ ప్రోగ్రాం అసోసియేటర్ పల్లవి, స్కూల్‌కమిటీ చైర్మన్ లక్షుమయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారకనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే గ్రామాల అభివృద్ధి

చెన్నూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : ఐకమత్యంగా ఉన్నప్పుడే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యేపుత్తా క్రిష్ణచైతన్యరెడ్డిఅన్నారు.మండలంలోని గుర్రం పాడు గ్రామంలో టీడీపీ సీనియర్ నాయ కుడు గన్నెపాటి నాగరాజు నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను టీడీపీ సీనియర్ నేతలు నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి ముండ్ల శ్రీనివాసులరెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు షేక్ ముక్తియార్, గన్నెపాటి సుబ్బరాయుడు, మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రామకోటిరెడ్డి, ఆవుల పవన్ కుమార్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, అల్లాడు రాజశేఖర్‌రెడ్డి, బుజ్జన్న, మన్నూరు అక్బర్,సంజీవ్‌పవన్ తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ

వేంపల్లె, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): స్వర్గీయ పీవీ నరసింహరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు పీవీ నరసింహరావ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ 1991 నుంచి 1997 వరకు కాంగ్రెస్ పార్టీజాతీయ అద్యక్షుడుగా పార్టీకి సేవ చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ తరఫున 20ఏళ్ల శాసనసభ్యునిగా,రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా సేవలందించారన్నారు. ముఖ్యమంత్రిగా చారిత్రాత్మక భూ సంస్కరణచట్టాన్ని తెచ్చారన్నారు. క్లిష్ట సమయంలో ప్రధానమంత్రి పదవి స్వీకరించి మైనారిటీ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపి ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడిన అపరచాణక్యుడు, ఆర్థిక మాంత్రికుడు, ఆధునిక భారత నిర్మాత పీవీ అని తులసిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌రెడ్డి,ఉత్తన్న,నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ విధులకు మాత్రమే కార్యదర్శులను పరిమితం చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

కడప మారుతీనగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పంచాయితీ కార్యదర్శులను సంబంధిత పంచాయతీ విధులకు మాత్రమే పరిమితం చేసేలా ప్రభుత్వం స్పందించాలని పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు అన్వర్‌బాష డిమాండ్ చేశారు. ఏ శాఖకు లేని ఐవీఆర్ఎస్ పంచాయతీ శాఖకు కూడా వద్దని, సచివాలయం వద్దు- పంచాయతీ ముద్దు అని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం అంబేడ్కర్ సర్కిల్ నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు సునీల్, యాకూబ్, లక్ష్మీపతి పలువురు మహిళా ప్రతినిధులు, పాల్గొన్నారు.

కనుల పండువగా శ్రీ కృష్ణపరమాత్ముని వివాహ మహోత్సవం



కడప కల్చరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): లోక కళ్యాణార్థం ఆధ్యాత్మి విద్యాప్రతిష్ఠానం వ్యవస్థాపకుడు ఆచార్య మాళిగి విద్యానిధి ఆధ్వర్యంలో శనివారం బ్రాహ్మణవీధిలో శ్రీ సత్యభామ రుక్మిణి సమేత శ్రీ కృష్ణపరమాత్ముని వివాహ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో ఉదయం 8 గంటలకు గోపూజ తదితర కార్యక్రమాలను నిర్వహి ంచారు. సాయంత్రం 6-30 గంటలకు కృష్ణపరమాత్ముని కళ్యాణం మనో హరంగా సాగింది. కార్యక్రమంలో మైసూరు రామచంద్రాచార్, పాండురంగా చార్, శ్రీనిధిఆచార్ భక్తులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు

పులివెందుల రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డులో పులివెందుల మున్సిపల్ అధికా రులు మరమ్మతులు చేపట్టారు. గురు వారం ఆంధ్రజ్యోతిలో చస్తే గానీ...చలనం రాదా...? అనే శీర్షికన ఈ రోడ్డు దుస్థితిపై కథనం వెలువడింది. దీనికి స్పందించిన మున్సిపల్ అధికారులు రోడ్డుకు మరమ్మ తులు చేపట్టారు. ఈ మరమ్మతులు మరో రెండు రోజుల్లో పూర్తిచేస్తామని మున్సిపాలిటీ అధికారులు వివరించారు.



రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం

వల్లూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దిగువపల్లె గ్రామంలో రైతు సేవా కేంద్రం ద్వారా 80శాతం సబ్సిడీతో డ్రోన్ పంపిణీతో పాటు ఉచితంగా మినుములు, రాగులు, జొన్నల పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ 80శాతం సబ్సిడీతో డ్రోన్ పరికరాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. యువతకు కొంత ఉపాధి దొరుకుతుందన్నారు. రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతో పంటలు పండించుకోవాలని సూచించారు. అగ్రికల్చర్ ఏడీఏ చంద్రానాయక్ మాట్లాడుతూ వరి పంట వేసే ముందు విత్తనశుద్ధి చేసుకోవాలన్నారు. సమావేశా నంతరం రైతులకు ఉచితంగా జొన్నలు, మినుములు, రాగులు (చిరుసంచులు) పంపిణీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ తరఫు నుంచి 80 శాతం సబ్సిడీతో శ్రీశివలక్ష్మి సంఘానికి కిసాన్‌డ్రోన్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నరసింహారెడ్డి, శాస్త్రవేత్తలు వీరయ్య, సునీల్, మానస, ఏవో కిరణ్ కుమార్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ కుళాయప్ప, మదన్‌మోహన్‌రెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి, సుబ్బిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, లక్ష్మీరెడ్డి, ఆకుల బ్రదర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

కడప నాగరాజుపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): సెలవు అయినప్పటికీ ఆదివారం విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యథాతథంగా పనిచేస్తాయని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు ఓపెన్ చేసి ఉంటాయని, ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని కోరారు.

విద్యా సామగ్రి పంపిణీ

సీకేదిన్నె, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవోలు సుజాత, రమాదేవి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం సీఎంఆర్‌పల్లె ప్రాథమిక పాఠశాలలో హైదరాబాదు వాస్తవ్యులు మార్తల నరేందర్‌రెడ్డి (సాఫ్ట్‌వేర్) రూ.17వేలు ఆర్థికసాయంతో 90 మంది విద్యార్థులకు ఉచితంగా విద్యాసామగ్రి అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కుళాయమ్మ, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

లింగాల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): లింగాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం పోస్టులు అద్దె ప్రాతిపదికన భర్తీ చేస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మోడల్ పరీక్షకు విశేష స్పందన



కడప రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శనివారం కడప బార్ అసోసియేషన్‌లో నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్షకు విశేష స్పందన లభించినట్లు సంఘం ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తెలిపారు. 25 మంది యువ న్యాయవాదులు పరీక్ష రాశారన్నారు. ఇందులో ఇందులో మహిళా న్యాయవాదులు టాపర్‌గా నిలిచారన్నారు. 100 ప్రశ్నలకు 100 మార్కులకు గాను ఎం. మీనాక్షి 95, బి. జుబేదా 92, ఎం. స్పందన 91, కే. సునీత 85, ఎస్. ప్రవల్లిక 84, అస్మతియా 83 మార్కులు సాధించారన్నారు. అంతకు ముందు కడప బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో భారత న్యాయవాద సంఘం నాయకులు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

కడపలో రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

కడప స్పోర్ట్స్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కడపలో 13న జరుగనున్న రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో బాడీ బిల్డర్లు పాల్గొని సత్తా చాటి విజేతలుగా నిలవాలని ది కడప బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగేష్, షేక్ యూనిస్ బాష కోరారు. శనివారం స్థానిక ఎన్‌జీఓ కాలనీలో గల మిస్టర్ ఫిట్ జిమ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తొలుత పోటీలకు సంబంధించిన పోస్టర్లను, ట్రోఫీలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ కుమార్, సీనియర్ బాడీ బిల్డర్స్ రషీద్, మహారాజ్, ఆర్గనైజింగ్ చైర్మన్ తాహీర్, మెరీస్‌కుమార్, నరసింహులు, నాగేంద్ర పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

సీకే దిన్నె, జూన్ 28 (ఆంధ్రజ్యోతి):కడప, రాయచోటి జాతీయ రహదారిలోని మూలవంక బ్రిడ్జి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాయచోటి నుంచి వస్తున్న టిప్పర్‌ను కడపవైపునుంచి బొలోరో పికప్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో బొలోరో డ్రైవర్ మణి ఇరుక్కుని తీవ్ర గాయాలయ్యాయి. సీకే దిన్నె పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్‌ను బయటికి తీసి 108 వాహనంలో రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధం కావాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి



కడప కలెక్టరేట్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికలో అన్ని డివిజన్లను గెలిచి మేయర్ స్థానం దక్కించు కొనేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంగా పని చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దివంగత ప్రధాని పీవీ నరసింహరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియాతో విజయజ్యోతి మాట్లాడుతూ కడప నగర కార్పొరేషన్ సభ్యుల పదవీ కాలం మార్చి నాటికి ముగియనుందన్నారు. 9 నెలల కాల వ్యవధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం సాధించేలా ఇప్పటి నుంచే ప్రజల మధ్యలో ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కదిరి ప్రసాద్, సిరాజుద్దీన్, రహమతుల్లాఖాన్ నీలం, రఫీఖాన్, సుశీల్ కుమార్, మామిళ్ల బాబు, ముబారక్, పాలగిరి శివ,హరిప్రసాద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు వెలగక ప్రజల అవస్థలు

కడప నాగరాజుపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కడప నగరంలోని ఐటీఐ సర్కిల్ బాలాజీ నగర్‌లో వీధిలైట్లు వెలగక ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. చీకటిగా ఉండడంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అక్కడే పాఠశాల కూడా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ముఖ్యంగా 10వ తరగతి పిల్లలు నైట్ స్టడీ కోసం రాత్రి 8గంటల వరకు ఇక్కడే ఉండాల్సి వస్తోంది. దీంతో రాత్రి పూట వెళ్లి పిల్లల్ని పిలుచుకురావాలంటే భయాందోళకు గురవుతున్నామని వాపోతున్నారు. అంతేకాకుండా ఆ ప్రాంతంలో ఖాళీ స్థలాలలో అసాంఘిక కార్యకలాపాలు కూడా ఎక్కువ అయ్యాయి. వాహనదారులు విద్యార్థులు,చుట్టుపక్కల ప్రాంతాల వారు ఇబ్బందిపడుతున్నారు. సంబంధిత అధికారులు గమనించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



బాలాజీ నగర్‌లోని ఓ ప్రాంతంలో వీధి దీపాలు వెలగని దృశ్యం

పంటల సాగులో మెలకువలు పాటించాలి



ఎన్. శ్రీకాంత్‌రెడ్డి
మండల వ్యవసాయాధికారి, జమ్మలమడుగు

ముఖాముఖి

జమ్మలమడుగు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రతి రైతు సంటల సాగులో మెలకువలు పాటించి మేలైన దిగుబడులు సాధించాలని జమ్మలమడుగు వ్యవసాయాధికారి ఎన్.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఖరీఫ్ పంటలసాగుపై అధికారుల సూచనలు పాటించాలని 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

పశ్న: ఖరీఫ్ సీజన్ ఎప్పటినుంచి ప్రారంభమైంది?

జవాబు: ఖరీఫ్ సీజన్ ప్రస్తుతం ప్రారంభమైంది. రైతులు పంటల పొలాలు దున్ని పంటలు సాగు చేయడానికి పొలాలను సర్వం సిద్ధం చేస్తున్నారు.

పశ్న: జమ్మలమడుగులో ఏయే పంటలు సాగు చేస్తారు ?

జవాబు: జమ్మలమడుగు మండలంలో ఎక్కువగా రైతులు వరి, పత్తి, కంది, ఉద్యానవన పంటల్లో కరివేపాకు ఎక్కువగా సాగు చేస్తారు.

ప్రశ్న: వరి పంట ఏయే గ్రామాల్లో పండిస్తారు ?

జవాబు: వరి పంటను మండలంలోని ధర్మాపురం, పెద్దదండ్లూరు, చలివెందుల, పి.సుగుమంచిపల్లి, పూర్వపు బొమ్మేపల్లె, గూడెం చెరువు, పొన్నతోట, అంబవరం గ్రామాల్లో సాగు చేస్తారు.

ప్రశ్న: అన్నదాత సుఖీభవకు ఎంత మంది ఎంపికయ్యారు ?

జవాబు: మండలంలో 4,600 మంది రైతులు అన్నదాతా సుఖీభవకు అన్ని అర్హతలతో ఉన్నారు.

ప్రశ్న: కరివేపాకు పంట ఎక్కువగా ఏ గ్రామంలో సాగు చేస్తారు. ?

జవాబు: కరివేపాకు పంట ఎస్.ఉప్పలపాడు గ్రామంలో దాదాపు 300 ఎకరాల్లో సాగు చేస్తారు.

ఇలా ఉంటే వ్యాధులు ప్రబలవా?



మైదుకూరులో రోడ్డుపక్కన పేరుకుపోయిన చెత్త కుప్పల వద్ద సంచరిస్తున్న పందులు



దువ్వూరులో జనసంచార ప్రదేశంలో కాలువలో నిలిచిపోయిన మురుగునీరు

మైదుకూరు రూరల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి) : మురుగునీరు చెత్తకుప్పలు ఉంటే వ్యాధులు ప్రబలవా? అంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒక వైపు సీజనల్ వ్యాధులు సోకకుండా పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలంటూ అధికారులు పేర్కొంటున్నా అవి ఆచరణలో కొన్నిచోట్ల ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. నియోజకవర్గ కేంద్రమైన మైదుకూరు పట్టణంలో కొన్ని చోట్ల రోడ్డుపక్రనే చెత్తకుప్పలు పేరుకుపోయి వాటిలో పందులు తిరుగుతున్నా పట్టించుకునేవారు లేరు. ప్రస్తుతం వర్షాకాలం రావడంతో సీజనల్ వ్యాధులు ఇప్పుడిప్పుడే విజృభిస్తున్నాయి. మురుగు కాలువల్లో పూడికతీయకపోవడం, వీధుల్లో చెత్త చెదారాలు పే రుకుపోవడంతో దోమలు వ్యాప్తిచెంది రోగాలు విజృంభిస్తాయన్నారు. వ్యాధులు రాకమును పే అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మురుగునీటితో ఇబ్బందులు

దువ్వూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): దువ్వూరు మండలం నీలాపురంగ్రామంలో మురుగునీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ నడిబొడ్డున జనసంచారం కలిగిన ప్రదేశంలో ఉన్న మురుగునీటి కాలువలో మురుగు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కనీసం కాలువపైనే ఇనుప గరండాలు లేక సిమెంటు దిమ్మెలతో మూతవేస్తే కొంతలో కొంతైనా సమస్యలు ఉండవని పలువురు పేర్కొంటున్నారు. నిత్యం జనరద్దీ ఉన్నచోటే మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సీజనల్ వ్యాధులు ప్రబలక ముందే తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి నగదు పురస్కారాలు అందజేస్తున్న డిప్యూటీ డీఈవో మీనాక్షి

ప్రొద్దుటూరు టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కొర్రపాడు రోడ్డులోని రమణ మహర్షి ఎయిడెడ్ పాఠశాలలో 1985-86 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.10 వేలు నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ఆడుకోవడానికి రూ.15 వేలు క్రీడా సామగ్రి అందజేశారు. 6 నుంచి 9వ తరగతి వరకు ఎఫ్ఏ, ఎస్ఏ పరీక్షల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. పూర్వ విద్యార్థులు విద్యార్థులకు రూ.60 వేలు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఉపవిద్యాశాఖాధికారి యు.మీనాక్షి మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులను ప్రోత్సహించడానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు సావిత్రమ్మ, శోభారాణి, పూర్వ విద్యార్థులు చాపాడు ఎంఈవో వంశీకృష్ణ, విశ్వనాథ్, ప్రభు, లక్ష్మీకాంతరెడ్డి, రామ్‌సాయిగుప్త, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిప్రకాశ్, సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సగిలేరు గురుకులాన్ని తరలించడం సరికాదు

బద్వేలు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బి.కోడూరు మండలం సగిలేరు గురుకుల పాఠశాలను బ్రహ్మంగారిమఠం తోట్లపల్లిలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలకు తరలించడం సరి కాదని బద్వేలు దళిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారులు స్పందించి బద్వేలు తాలూకా ఎస్సీ రిజర్వుడు ప్రాంతంలో గురుకుల పాఠశాలను ఇతర ప్రాంతాలకు తరలించ కుండా అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేడ్కర్ సమితి రాష్ట్ర ప్రతినిధి ముళ్లపాటి పిచ్చయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి వెఖకటరమణ పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వెంబి ఈశ్వర్

పోరుమామిళ్లలో: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురు కులాన్ని సగిలేరు లోనే కొనసాగించాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనరు ఎంబడి ఈశ్వర్, కోకన్వీనరు ముత్యాల ప్రసాద్, బండి ఓబులేసు, పిడుగు మస్తాన్, భైరవ ప్రసాద్‌లు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజాసంఘాల అభిప్రాయం పరిగణనలోకి తీసుకుని పాఠశాలను యథావిధిగా కొనసాగించాలన్నారు. నియోజకవర్గంలో ఏకైక బాలుర గురుకులాన్ని పరిరక్షించుకోవ డానికి పార్టీలకతీతంతా సంఘాలకతీతంగా అందరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌నాయకులు, మాల మహానాడు నాయకులు, సునీల్‌కుమార్, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలి



గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

ప్రొద్దుటూరు టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సీఐటీయూ ఇంజనీరింగ్ సెక్షన్ గౌరవాధ్యక్షుడు విజయకుమార్, మున్సిపల్ యూనియన్ పట్టణ కోశాధికారి రాఘవులు పేర్కొన్నారు. శనివారం సీఐటీయూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పిలుపులో భాగంగా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ పార్కులోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు జీవోనెం.15, 16 మేరకు వేతనాలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే వచ్చే నెల 4వ తేదీ విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్త సమ్మెకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ సెక్షన్ పట్టణాధ్యక్షుడు గంగాధర్‌రెడ్డి, కార్యదర్శి బాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేషు, కోశాధికారి శివన్న, బాలాజీ, బాబు, జాషువా ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



బస్టాండు కూడలిలో అవగాహన కల్పిస్తున్న సీఐ మోహన్

ఖాజీపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సీఐ మోహన్ అన్నారు. శనివారం బస్టాండు కూడలిలో ఆటోడ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐమాట్లాడుతూ యువకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు గురై వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అలా కాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించగలిగితే గమ్యస్థానం చేరుకోగలమన్నారు. అలాగే బస్టాండు కూడలిలో వాహనాలను ఎక్కడ పడితే అక్కడ ఆపితే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అదే విధంగా జాతీయ రహదారి వెంబడి ట్రాఫిక్ నిబంధనల బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, స్కూటరిస్టులు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ నడుపవద్దని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలి

● మండల సమావేశంలో సర్పంచ్‌ల డిమాండ్

జమ్మలమడుగు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచులు 15వ ఆర్థిక సంఘం నిధులు వెంటనే విడుదల చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో ఎంపీపీ హరిత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సర్పంచులు, వారి వారి గ్రామాల్లో సమస్యలను తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో సైదున్నీసా మాట్లాడుతూ మండలంలో సమస్యలపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎక్కడ సమస్యలు లేకుండా వెనువెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. పారిశుధ్యం, మంచినీటి ఇబ్బందులు, ఇతరత్రా సమస్యలుంటే వెంటనే తెలియజేయాలన్నారు. అనంతరం సర్పంచులు బిల్లుల కోసం మాట్లాడారు. కాగా అధికారులు మండల సర్వసభ్య సమాశానికి ఎవరికి సమాచారం ఇవ్వకుండానే సమావేశాన్ని మొక్కుబడిగా నిర్వహించడం గమనార్హం. కాగా మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యంపై మంచినీటి పైపుల లీకేజీ సమస్యలు తాండవిస్తున్నా మండల సమావేశంలో సభ్యులు ఎవ్వరూ ప్రస్తావించకుండానే సమావేశం మమ అనిపించారు. , ఇప్పటికే గ్రామాల్లో సమస్యలపై ప్రజలు నేరుగా ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేస్తుండడం కొసమెరుపు

నరసింహుడికి పూజలు

బద్వేలు రూరల్. జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ పరిధిలోని వల్లెరవారిపల్లె గ్రామంలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆషాడమాస శనివారం సందర్భంగా స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లు ప్రత్యేక పూల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

మహాసభలను జయప్రదం చేయండి

పోరుమామిళ్ల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ అన్నారు. శనివారం మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. మహాసభలకు ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ



బద్వేలుటౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : తిరుమలట్రస్ట్ బెంగుళూరు వారి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని మహమ్మద్‌కాలనీలో శనివారం రాజీవ్ విద్యామిషన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రిని వితరణగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మాచుపల్లె లక్ష్మీదేవిలు విద్యాసామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ బెంగుళూవారి సహకారంతో విద్యాసామాగ్రిని అందజేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో లలిత, వల్లెంకొండు ధనలక్ష్మి, సుజాత, సౌజన్య, సుబ్బరాయుడు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా అంగన్వాడీ కేంద్రం



అర్ధాంతరంగా ఆగిపోయిన అంగన్వాడీ భవన నిర్మాణం

పెద్దముడియం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పెద్దపసుపుల గ్రామం మొదటి బస్టాండు సమీపంలో అంగన్వాడీ కేంద్రం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. సుమారు 8 సంవత్సరాల క్రితం ఈ అంగన్వాడీ భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సుమారు రూ.10లక్షల అంచనా వ్యయంతో ప్రారంభించిన భవనం పనులు నేటికీ పూర్తి కాకపోవడం గమనార్హం. దాదాపు రూ.5లక్షల వరకు భవన నిర్మాణ పనులకు వెచ్చించి పిల్లర్లు వేసి శ్లాబులు కూడా పూర్తి చేశారు. అయితే ఏమైందో ఏమో అర్ధాంతరంగా మిగిలిన పనులు ఆగిపోయాయి. కాగా ఏళ్లు గడుస్తున్నా భవనం పనులు పూర్తి చేసేందుకు అధికారులు శ్రద్ధ చూపకపోవడం గమనార్హం. మరోవైపు భవనం అందుబాటులో లేక అంగన్వాడీ కేంద్రం అద్దెభవనంలో కొనసాగుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై తెలియజేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం అందిస్తున్న పథకాలపై నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాని టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి అన్నారు. శనివారం జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో ప్రభుత్వ కార్యక్రమాల గురించి, కస్లర్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి పనుల గురించి తెలియజేశారు. పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, అన్న క్యాంటిన్లు, పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. ప్రతి ఇంటి దగ్గరకు వెళ్లి ఆ ఇంటిలో సంక్షేమం పథకాలు అందాయా? లేక అందలేదా? అనూ సమస్యలపై మై టీడీపీ యాప్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జూలై 2వ తేదీ నుంచి జరిగే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జిలకు దిశ, నిర్దేశం భూపేశ్‌రెడ్డి చేశారు. సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పౌష్టికాహారం



అవగాహన కల్పిస్తున్న ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ అంకయ్యకుమార్

ప్రొద్దుటూరు రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): చిరుధాన్యాలను వినియోగించడం వలన వివిధ రకాలైన పోషకాలు పొంది మెరుగైన పౌష్టికాహారం అందుతుందని ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ అంకయ్యకుమార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మూలవారిపల్లె గ్రామంలో ఎస్సీ, ఎస్టీ మహిళలు, నిరుద్యోగ యువతకు చిరుధాన్యాల ప్రాముఖ్యత, వ్యవస్థాపకాభివృద్ధి, మెరుగైన ఆరోగ్యం తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు తక్కువ నీటితో, వర్షాధార పంటగా పండించవచ్చన్నారు. కమ్యూనిటీ సైన్స్ సైంటిస్ట్ డాక్టర్ ప్రశాంతి చిరుధాన్యాలు-ఆరోగ్య ప్రయోజనాలపై పొజెక్టరు, వివిధ వీడియోల ద్వారా మహిళలకు చిరుధాన్యాలతో వివిధ వంటకాల తయారీపై అవగాహన కల్పించారు. జొన్నలతో బిస్కెట్లు తయారు చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఓబులేసు, యానిమేటర్ మేరీ, స్థానిక మహిళలు, డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

బద్వేలు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని చిన్నకేశంపల్లె ప్రధానోపాధ్యాయుడు గంజి పెంచలయ్య పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శనివారం పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల భాగస్వామ్యం ద్వారానే సాధ్యమైందన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పెంచలయ్య, టీవీ సుబ్బారావు, మాధన విజయ్‌కుమార్, వరలక్ష్మి, తదితరులను శాలువా, పూలమాలల తో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్‌కుమార్‌రెడ్డి, శివప్రసాద్, రవీంద్రారెడ్డి, పి.సుబ్బరాయుడు, ఎస్.గౌస్‌బాష, సీవీ రమణ, వై. రామ్మోహన్, పీరాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.


వార్డుల్లోని సమస్యలపై గళమెత్తిన కౌన్సిలర్లు



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు

బద్వేలుటౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వార్డుల్లోని సమస్యలపై కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్‌రెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి బద్వేలు తహసీల్దార్ ఉదయభాస్కరరాజు, గోపవరం తహసీల్దార్ త్రిభువన్‌రెడిలు హాజరయ్యారు. ముందుగా కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని అంశాలపై చర్చించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 2.ఓ పథకంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో 1200 కొత్త గృహాలు మంజూరయ్యాయన్నారు. మున్సిపాలిటీ పార్కులు,కానీ ఎటువంటి ఆటస్థలాలు కానీ లేవని, దానికి సంబంధించి తెలుగుగంగ యూనిట్‌లోని స్థలాన్ని ఉపయోగిం చుకుంటే అన్ని విధాలా బాగుంటుందని తహసీల్దార్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కమిషనర్ వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టి మున్సిపాలిటీలో అన్ని వసతులు కల్పించేలా చర్యలు చేపడుతామన్నారు. అనంతరం 24వ వార్డు కౌన్సిలర్ రాగిమాను రవితేజ మాట్లాడుతూ వెంకటయ్యనగర్‌లోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిత్యం మురుగుకాలువలగుండా నీరంతా రోడ్డుపై ప్రవహిస్తూ ఉందని, ఎన్ని మార్లు కౌన్సిల్ సమావేశం దృష్టికి తెచ్చినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 4వ వార్డు కౌన్సిలర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె వార్డులో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. 3వ వార్డు కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ వార్డుల్లో వీధి లైట్లపైనా, తాగునీటి సమస్యలపైనా అనేక మార్లు సమావేశం దృష్టికి తెచ్చినా ఇప్పటి వరకు పరిష్కరిం చలేదన్నారు. అనంతరం ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణంలో జనాభా పెరిగిపోవడంతో ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి



నిరసన తెలుపుతున్న డీవైఎఫ్ఐ కమిటీ నాయకులు, విద్యార్థులు

జమ్మలమడుగు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కోల్‌కత్తాలో లా విద్యార్థినిపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డీవైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షుడు సుబహాన్, ఆటో యూనియన్ నాయకులు, డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాలలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థిని సంఘటన మరువకముందే మళ్లీ బెంగాల్‌లో లా విద్యార్థినిపై అత్యాచార సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. దేశంలో మహిళా విద్యార్థులపై అత్యాచారాలు, దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ నాయకులు కృష్ణారెడ్డి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ప్రొద్దుటూరు టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక కొర్రపాడు రోడ్డులోని కేసీ పుల్లయ్య స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. శనివారం శ్రీశ్రీ హోలిస్టిక్ ఆస్పత్రి వైద్యులు 200 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు రాజశేఖర్‌శర్మ, హరీష్‌బాబు, నాగశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ జీవన శైలిలో వచ్చిన మార్పుల వలన బీపీ, షుగర్ వ్యాధులు సర్వసాధారణమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో కేసీ పుల్లయ్య ఫౌండేషన్ సిబ్బంది చలపతి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.